విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 13, జూన్ 2024 | 8 పేజీలు

ప్రమాణ స్వీకారానికి తరలిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-రాయచోటి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ ప్రమాణస్వీకారం మహోత్సవానికి సంబేపల్లె మాజీ జడ్పిటిసి మల్లు నర్సారెడ్డి, టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చిన్న రెడ్డయ్య యాదవ్ స్థానిక నాయకులతో విజయవాడకు తరలి వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, నారా చంద్రబాబు రాష్ట్ర మంత్రిగా రాయచోటి టిడిపి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రమాణ స్వీకారం మహోత్సవం సందర్భంగా కలిసి అభినందనలు తెలియజేశారు. రాయచోటి నియోజక వర్గం లో మొట్టమొదటి మంత్రి పదవి రాంప్రసాద్ రెడ్డికి వరించడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రాయచోటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున రెడ్డి ధర్మారెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవాన్ని వీక్షించిన ప్రజలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించడంతో తెదేపా కూటమి కొత్తగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి పదవిని చేపట్టారు. బుధవారం కృష్ణా జిల్లా గన్నవరం సమీపంలోని కేసరిపల్లి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు ప్రముఖులు, కేంద్ర మంత్రులు, కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారుల సమక్షంలో.. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఇతర మంత్రివర్గం చేత రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అత్యంత వైభవంగా జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు వీక్షించేలా.. వైఎస్ఆర్ జిల్లా యంత్రాంగం కడప నగరంలోని నూర్జహాన్ కల్యాణ మండపంలో ప్రత్యక్ష ప్రసార ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి అధికారులు, స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చం ద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడాన్ని లైవ్ ద్వారా వీక్షించిన పలువురు మహిళలు మాట్లాడుతూ.. గతంలో ముఖ్యమంత్రిగా చాలా అనుభవం ఉన్న ఆయన ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడవాలని, రాష్ట్రంలో సుభిక్ష పాలన సాగాలని కోరుకుంటూ ఆయన కడప జిల్లాను కూడా అన్ని విధాలా అభివృద్ధి చేస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన అమీర్ బాబు: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం అనంతరం బుధవారం విజయవాడలోని పలువురు మంత్రులు ప్రమాణ స్వీకారోత్సవంలో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్ అమీర్ బాబు శుభాకాంక్షలు తెలిపారు శుభాకాంక్షలు తెలిపిన వారిలో కింజరపు అచ్చం నాయుడు ఎన్ ఎం డి ఫరూక్ మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన అంతమొందించి తెలుగుదేశం పార్టీకి ప్రజలు పట్టం కట్టడం శుభపరిణామమని అన్నారు. ప్రజా తీర్పును గౌరవించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అడుగుజాడల్లో నడిచి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు. రాష్ట్రం ఈ ఐదు సంవత్సరాల లో ఎంతో వెనుకబడిందని ఆర్థికంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు మా నాయకులు నారా చంద్రబాబు నాయుడు అడుగులేస్తున్నారని ఆయనతో కలిసి రాష్ట్ర అభివృద్ధికి మంత్రులు తమ సహకారాన్ని అందిస్తూ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, కడప తెలుగు యువత నగర మాజీ అధ్యక్షులు. మేకల వెంకటేష్ యాదవ్, తెలుగు యువత నూర్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు వాసి
సత్యకుమార్‌కు దక్కిన మంత్రి పదవి
హర్షం వ్యక్తం చేసిన ప్రజలు, అభిమానులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరుకు ఈ ప్రభుత్వంలో మంత్రి పదవి దక్కకున్నా టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు విడుదల చేసిన మంత్రుల జాబితాలో ప్రొద్దుటూరు వాసి సత్యకుమార్ యాదవ్‌కు మంత్రి పదవి లభించింది. ఈయన ధర్మవరం నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా వైసీపీ నేత కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై విజయం సాధించారు. సత్యకుమార్ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు వద్ద ఓఎస్డీగా వ్యవహరించారు. సత్యకుమార్‌కు మం త్రి పదవి రావడంతో ప్రొద్దుటూరుకు చెందిన ఆయన సన్నిహితులు, కూటమి నేతలు సంతోషం వ్యక్తం చేస్తు న్నారు. కాగా ఇప్పటివరకు ప్రొద్దుటూరు నియోజక వర్గానికి మంత్రి వర్గంలో చోటు దక్కలేదు. సీనియర్ నేత, 6వ సారి ఎమ్మెల్యేగా గెలిచిన వరదరాజుల రెడ్డికి మంత్రి పదవి వరిస్తుందని కూటమి నేతలు, ప్రొద్దుటూరు ప్రజలు భావించారు. అయినా మంత్రి పదవి ఆయనకు వరించలేదు. అయితే ప్రొద్దుటూరుకు చెందిన ధర్మవరం ఎమ్మెల్యేగా గెలుపొందిన సత్యకుమార్‌కు మంత్రి పదవి దక్కడంతో ఇక్కడి ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

మండిపల్లికి మంత్రి పదవి వరించడంతో..
టీడీపీ నేతలు సంబరాలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : రాయచోటి నియోజక వర్గ ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి మంత్రి పదవి వరించడంతో టీడీపీ శ్రేణుల్లో నూతన ఉత్సా హం నేలకొనుంది. మండల కేంద్రం లోని మూడు రోడ్ల కూడలిలో బుధవారం డాక్టర్.షఫీ నాయక్ ఆధ్వర్యం లో రాముడికి మంత్రి పదవి వరించడంతో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులతో సహా బాణాసంచా పేలుస్తూ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. జై తెలుగు దేశం, జై చంద్రబాబు నాయుడు, జై రాంప్రసాద్ రెడ్డి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ షఫీ నాయక్ మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాయచోటి నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన నాయకత్వ లక్షణాల ను గుర్తించి ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటాడని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాడని నమ్మకంతో -4లో

ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రమాణస్వీకారం వీక్షణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఎల్ఈడీ స్క్రీన్‌పై వీక్షించేలా పురపాలిక కార్యాలయ ప్రాంగణంలో అధికారులు ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున ఇక్కడికి చేరుకున్న మహిళలు, కూటమి శ్రేణులు కార్యక్రమాన్ని తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. మండల తాహసీల్దార్ సౌజన్యలక్ష్మీ, ఎంపీడీఓ జోసెఫ్, మున్సిపల్ కమీషనర్ రామకృష్ణ, ఆర్ఓ గంగిరెడ్డి, ఆయా శాఖల ఇతర అధికారులు సిబ్బంది కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. పురపాలిక అధికారులు కార్యక్రమానికి హాజరయ్యే వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఈఏపిసెట్ ఫలితాలలో క్రిష్ణారెడ్డి సిద్ధార్థ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర -మదనపల్లి : మదనపల్లె పట్టణంలోని కృష్ణారెడ్డి సిద్ధార్థ కళాశాల విద్యార్థులు ఈఏపి సెట్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. మంగళవారం విడుదలైన ఈ ఫలితాలలో కళాశాలకు చెందిన %ా%. మహేంద్ర 3,985 ర్యాంక్ తో ప్రథమ స్థానం సాధించాడు. అలాగే పి.మహేష్ 5,102, ఎం. గౌతమి 5,627, పి. అల్లాబకాష్ 7,532, పి.హర్షవర్ధన్ 7,835, బి. బాలాజి 9,215, యస్. హిమయశ్రీ -11,299, ఎం. కిశోర్ 12,354, జి. తుషార్ 13,392, కె. లోహిత 14,207, బి. పుష్పప్రియ 14,966 ర్యాంకు లను సాధించి కళాశాలను అగ్రస్థానంలో నిలిపారు. వీరందరినీ బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, అధ్యాపకులు అభినంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంతటి ఘన విజయానికి కారకులైన విద్యార్థుల తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, అధ్యాపకేతర బృందానికి ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కళాశాల లో కేక్ కట్ చేసి, విద్యార్థులకు స్వీట్స్ తినిపించి సంబరాలు చేసుకున్నారు.

మోతి నగర్‌లో టిడిపి సంబరాలు

విశాలాంధ్ర- మదనపల్లి : మదనపల్లె పట్టణంలోని మోతి నగర్ లో బుధవారం టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో టిడిపి సీనియర్ నాయకుడు ఎస్ఏ మస్తాన్ సతీమణి నజ్రీన్ తాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. మోతీ నగర్ లోని పార్టీ కార్యకర్తలు, ఆ ప్రాంతవాసులు, ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకున్నారు. ఈ సందర్భంగా నస్రీంతాజ్ మాట్లాడుతూ ప్రజా పాలన చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని.. ప్రతి ఒక్కరూ సుఖసంతో షాలతో సుభిక్షంగా ఉంటారని తెలిపారు. నిరుద్యోగ యువతకు భారీ స్థాయిలో ఉద్యోగాల కల్పన మరియు రాష్ట్రానికి పరిశ్రమలు రావడం, ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా కృషి వల్ల మదనపల్లె ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మోతీ నగర్ వాసులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబరాన్ని అంటిన టిడిపి శ్రేణుల సంబరాలు

విశాలాంధ్ర - బద్వేలు : రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగోసారి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకా రం చేసిన సందర్భంగా బుధవారం బద్వేలు వ్యాప్తంగా టిడిపి జనసేన బిజెపి శ్రేణులు సంబరాలు నిర్వహిం చారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ మంత్రిగా ప్రమాణస్వీకారన్నీ తిలకిం చేందుకు టిడిపి నేతలు పెద్దలు పట్టణంలోని ప్రధాన కూడలిలో ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు. ప్రమాణ స్వీకారం సందర్భంగా బద్వేలు పట్టణంలో టిడిపి శ్రేణులు భారీ ఎత్తున బాణాచాంచ పేల్చుతూ సంబ రాలలో మునిగితేలా రు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానాన్ని చాటు కున్నా రు. పట్టణమంతా పశుమయం అయింది ము ఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు జై మంత్రి పవన్ కళ్యాణ్ జై అంటూ కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం అన్న క్యాంటీన్ ప్రారంభించి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఊహించిన రీతిలో కూటమికి మెజార్టీ రావడంతో కూటమి శ్రేణులు ఆనందంతోసంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్య క్షుడు వెంగళరెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు మహబూబ్ బాషా బిగ్ బాస్ జీవీ సుబ్బారెడ్డి పాటూరు నరసింహ రెడ్డి కొండ్రెడ్డి గంగిరెడ్డి శివశంకర్ రెడ్డి రామిరెడ్డి జయ చంద్రారెడ్డి లాయర్ ప్రసాద్ భూపాల్ రెడ్డి వంకెల సుబ్బరాయుడు నరసింహానాయుడు నాగ భూషణం మితకాయల రమణ కాట్రాజు హుస్సేన్ పేరా కొంకుల రామకృష్ణ రవి సన్నీ బోయిన సుబ్బరాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తల బైక్ ర్యాలీ

విశాలాంధ్ర- మదనపల్లి : టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఆంధ్రప్రద ేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న వేళ మదనపల్లె లో టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తల సంబరాలు అంబరాన్నంటాయి. మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ భాష తమ్ముడు జంషీర్ భాష ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన కూడళ్ల లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక బెంగళూరు బస్టాండ్ లో పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐదేళ్ల అరాచక పాలనకు స్వస్తి చెప్పి ప్రజా పాలనకు నేటి నుంచి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు ఒక విజన్ ఉన్న నాయకుడని ఆంధ్రప్రదేశ్ ను అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ కు మంచి రోజులు వచ్చాయని స్పష్టం చేశారు. సైకో పాలనలో వెనుకబడి పోయిన రాష్ట్రం మళ్లీ అభివృద్ధి పథంలో కొత్త పుంతలు తొక్కుతూ ముందుకు దూసుకెళు తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ ఎ మస్తాన్, చిన్ని, బాబ, మాజీ కౌన్సిలర్లు రాధమ్మ, పులి మహాలక్ష్మి, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : శ్రీసాయి ఈశ్వరమ్మ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు గంగరాజు పుష్పలత,బుధవారం ఆనాథ వృద్ధుడికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు.వివరాలిలా ఉన్నాయి.గత సంవత్సరం 13 సెప్టెంబర్ 2023 న చిట్వేల్ రోడ్డు లోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన గేటు వద్ద అనాథ వృద్ధుడు లెయ్యలేక, లేస్తే కూర్చోలేక విషమ పరిస్థితిలో ఇబ్బందులు పడుతున్నా దారిన వచ్చి పోయే వాళ్లు చూస్తూ పోతున్నారే ఎవరూ పట్టించుకోకపోవడంతో స్థానికులు కొంత మంది అనాథ వృద్ధుడి ఇబ్బందులు గురించి శ్రీసాయి ఈశ్వరమ్మ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు గంగరాజు పుష్పలత దృష్టికి తీసుకుపోవడంతో ఆమె హుటాహుటిన అక్కడికి వెళ్లి వృద్ధుడిని ఆప్యాయంగా పలకరించినా సరిగా మాట్లాడలేక పోవడంతో ఆటో లో ఆశ్రమానికి తీసుకు వచ్చి 9 నెలల పాటు తనయులతో వైద్యం అందించి కొంత వరకు కాపాడగలిగారు.ఎంత కష్టపడ్డా ఆరోగ్యం అదుపులోకి రాక బుధవారం మృతి చెందాడు.విజయవర్మ, శివకుమార్ రాజు, లక్ష్మి గార్డెన్ రాజు తదితరులు అంత్యక్రియలు నిర్వహించి మాన వత్వం చాటుకున్నారు.ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడుతూ పుట్టుకతో ఎవరూ అనాథలు కాదని పరిస్థితుల ప్రభావం వలన ఆనాథలు అవుతున్నారని అలాంటి వారికి చేయూతను అందించడమే మన భాద్యత అన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సేవాకార్యక్ర మాలను అలవర్చుకోవాలని కోరారు.

164 సీట్లిచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ప్రజ లు బిజెపి, తెలుగుదేశం, జనసేన, పార్టీల కూటమిని ఆదరించి 164 సీట్లు ఇచ్చినం దుకు రాష్ట్ర ప్రజలకు బీజేపీ నాయకులు ఉట్టి శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలుపుతూ కొర్రపాటి పల్లెలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను పలకరించారు. ఈ సందర్భంగా ఉట్టి శ్రీనివాసులు మాట్లాడు తూ ఓట్ల రాజ కీయాలు చేయకుండా, ప్రజాసేవే పరమా వధిగా భావించి ప్రతి ఒక్కరిని కలుపుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి వంకదారి జయరాం, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి దంతిక పీరయ్య, తెలుగు దేశం నాయకుడు కల్లూరి బాలు, కిరణ్, హరి సంసోన్, కిషోర్, బాలుడు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర - బద్వేలు : పట్టణంలోని నెల్లూరు రోడ్డు నందు గల హెచ్పి పెట్రోల్ బంక్ వద్ద పెట్రోల్ బంక్ యజమాన్యం నిర్లక్ష్యంతో వర్షపు నీరు ట్యాంక్ లోకి చేరడం తో కలుషితమైన పెట్రోలు ని మోటార్ హ్యాం డ్ బోర్ ద్వారా రోడ్డుపైకి వదలడంతో రోడ్డు పై మంటలు చెల్లరేగాయి స్థానికుల సహా యంతో మంటలు అదుపు చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

కేంద్ర మంత్రితో టీడీపీ నేత సురేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీఎం సురేష్‌నాయుడు కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను బుధవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాం క్షలు తెలిపారు. తెలంగాణా రాష్ట్రానికి చెంది న బండి సంజయ్ ఏపీలో ఎన్డీఏ కూటమి అఖండ విజయంపై హర్షం వ్యక్తం చేశారు.

కారు బోల్తా- దంపతులకు గాయాలు

విశాలాంధ్ర -మదనపల్లి : డ్రైవర్ నిద్రమత్తు కారణంగా కారు బోల్తా పడి భార్యాభర్తలు తీవ్రంగా గాయ పడ్డారు. ఈ సం ఘటన బుధవా రం కురబలకోట మండలం లో చోటు చేసుకుంది. ముదివేడు పోలీసుల కథ నం మేరకు... నంద్యాల జిల్లా, ఆళ్లగడ్డ కు చెందిన కుమారస్వామి రాజు(62) జయ లక్ష్మి(56) దంపతులు సొంత పనిపై అద్దె కారులో బెంగుళూరుకు బయలుదేరారు. మార్గ మధ్యంలోని ముదివేడు గురుకుల పాఠశాల వద్ద డ్రైవర్ రాజు నిద్ర మత్తుతో కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ స్వల్పంగా గాయపడగా, దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచా రం మేరకు 108 సిబ్బంది మనోహర్ తదితరులు బాధితులను మదనపల్లె సర్వజన బోధనా స్పత్రికి తరలించారు. సకాలంలో వైద్యులు చికిత్స అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటున్నారు.

టెండరు నోటీసు

పంచాయితీరాజ్ క్వాలిటీ అస్యూరెన్సు & క్వాలిటీ కంట్రోల్ సబ్ - డివిజన్ ఆఫీసునకు (ఏప్రిల్ 2024 - మార్చి 2025) బాడుగ వాహనము కావలెను. టెండరులో పాల్గొనదలచిన వారు ఈ క్రింది చిరునామాను సంప్రదించవలెను.

షెడ్యూల్ తీసుకొను తేది: 13.06.2024 నుండి 26.06.2024 సాయంత్రం 3.00 గం॥ల వరకు
షెడ్యూల్ చివరి తేది: 28.06.2024 నుండి మధ్యాహ్నం 3.00 గం॥ల వరకు
షెడ్యూల్ తెరచు సమయం & తేది: 28.06.2024 మ॥ 4.00 గం॥ల వరకు
అడ్రస్సు: డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, క్వాలిటీ అస్యూరెన్సు & క్వాలిటీ కంట్రోల్ (పి.ఆర్) సబ్ - డివిజన్, మదనపల్లి.

వాటర్ ప్లాంట్ పున:ప్రారంభం

విశాలాంధ్ర -పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని బ్రాహ్మణపల్లి బీసీ కాలనీలో బుధవారం వాటర్ ప్లాంట్ ను పున ప్రారంభించారు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో బీసీ కాలనీలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. 2019 ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టింది. అనంతరం ఈ వాటర్ ప్లాంట్ స్థానిక వైసీపీ నాయకులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం టిడిపి మళ్లీ అధికారం చేపట్టింది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం పురస్కరించుకొని బుధవారం టిడిపి పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా వాటర్ ప్లాంట్ ను పున ప్రారంభించారు. వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని వెంకట్రామిరెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి శుభాకాంక్షలు

విశాలాంధ్ర - సుండుపల్లి : రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి మంత్రి పదవి వివరించడంతో సుండుపల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిరుమలరెడ్డి మంత్రి శివా రెడ్డి, మంత్రి రాం ప్రసాద్ రెడ్డిని విజయవాడలో కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుమలరెడ్డి మంత్రి శివారెడ్డి మాట్లాడుతూ యూవకుడు చాలా ఉత్సాహంగా ఎన్నికలు జరిపి రాయల సీమలో మరో పులివెందులని చెప్పుకునే రాయచోటి మా అడ్డా అని చెప్పుకునే వైసీపీ నాయకులకు చెంప పెట్టులా ప్రజలు తీర్పు ఇచ్చినారు రాముడు నాయకత్వాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,యువనాయకులు మంత్రి నారా లోకేష్ నాయుడు, రామ్ ప్రసాద్ రెడ్డికి మంత్రిపదవి ఇవ్వడం అన్నమయ్య జిల్లా ప్రజల అదృష్టం అన్నారు.జిల్లా అభివృద్ధికి సహకారం అందిస్తారని ఆశిద్దాం అన్నారు.

స్వీపర్లకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పెద్దాసుపత్రిలో పనిచేస్తున్న స్వీపర్లకు పెండింగ్‌లో ఉన్న 4 నెలల వేతనాలు కాంట్రాక్టర్ బాల నాగిరెడ్డి ద్వారా ఇప్పించాలని మెడికల్ సూపరింటెంట్ ను ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బ రాయుడు, పట్టణ అధ్యక్షులు వై.హరి కోరారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పెద్దాసుపత్రిలో నిరంతరం రోగుల తాకిడి అధికంగా ఉంటుందని, ఆపరేషన్ల విధుల్లో కూడ శానిటేషన్ సిబ్బంది హాజరవుతారని అక్కడి దుర్వాసనలను, అంటు రోగాలను లెక్క చేయకుండా అంకితభావంతో పనిచేసే వీరి కుటుం బాలు 4 నెలల వేతనాలు కాంట్రాక్టర్ ఇవ్వకపోవడం, ఈఎస్ఐ చెల్లించకపోవడంతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. గత ప్రభుత్వం ఈ కాంట్రాక్టర్ల ఆగడాలను పెంచి పోషించిందన్నారు. నూతనంగా ఎన్నికైన టీడీపీ ప్రభుత్వం ఈ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సూపరిండెంట్‌తో మాట్లాడ గా 5రోజుల్లో వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. సూపర్నెంట్‌ను కలిసిన వారిలో ఏఐటీయూసీ మెడికల్ యూనియన్ నాయకులు రాజన్న, ప్రమీళ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు ప్రమాణస్వీకార వేడుకలు

భారీ ఎత్తున ప్రమాణ స్వీకార బ్యానర్లు- రెడ్డియ్యకు నామినేట్ పోస్టు అంటూ జోరుగా ప్రచారం

విశాలాంధ్ర-అట్లూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు నాలుగవ ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వారి తనయుడు యువ నాయకుడు బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ రెడ్డి లసహకారంతో మరియు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి, క్రియాశీల నాయకులు అర్వ శ్రీనివాసులు రెడ్డి, మండల సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డిరెడ్డయ్య ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం అట్లూరు క్రాస్ రోడ్ శ్రీ అవదూత అబ్బిరెడ్డి స్వామి దేవాలయం వద్ద పెద్ద ఎత్తున టపాసులు కాల్చిభారీ కేక్ కట్ చేసి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి నుండి బద్వేల్ పట్టణంలో నాలుగు రోడ్లకు నలుమూలల ఇరువైపులా సుమారు 200 ప్రమాణ స్వీకారోత్సవ బ్యానర్లు భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. బద్వేల్ నియోజకవర్గం లో అట్లూరు మండల అధ్యక్షురాలు పొత్తపి రమాదేవి, ఎంపీపీఇన్చార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య ఆధ్వర్యంలోభారీ ఎత్తున ప్రమాణ స్వీకార బ్యానర్లుఏర్పాటు చేయడంతో టిడిపి కోటమి శ్రేణులు వకింత ఆశ్చర్యానికి లోనైంది. నియోజకవర్గ నేతగా గుర్తింపు ఉంది రెడ్డయ్యకుమండలంలోనే కాకుండా బద్వేల్ నియోజకవర్గం లో బంధువులు ,స్నేహి తులు ,శ్రేయోభిలాషి ఎక్కువ మంది ఉండడం వలన ఆయనకు నామినేట్ పోస్ట్ రావచ్చని ప్రచారం జరుగుతుంది. కార్యక్రమంలో తెదేపా నాయకులు వరికుంట సర్పంచ్ రమణ,తెలుగుయువత అధ్యక్షులు, బోవిళ్ళ. జయకృష్ణారెడ్డి, బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రుషికేశవ, బో విల్ల .లక్ష్మీ నర్సారెడ్డి ,పొత్త పి.నరసింహ, పెంచలయ్య, కొల్లు వెంకట సుబ్బారెడ్డి, ఉపతి. సుబ్బారెడ్డి, పుల్లారెడ్డి ,తిరుపా ల్రెడ్డి ,మీనాక్షి రెడ్డి, అర్వ శేషారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,ఈశ్వర్ రెడ్డి, లేవకు. రామకృష్ణారెడ్డి, నర్సారెడ్డి, పరమేష్ యాదవ్ , ఈటె.మస్తాన్ యాదవ్ , సంజీవ్,దేవర వెంకటేష్ ,కాసల టైలర్ అయ్యావారయ్య, యూత్ నాయకులు బాలకృష్ణ, మన్నూరు నరసింహ, కొప్పుల నాగేష్,ఈరి గోపాలయ్య, రవి , చండువాయి పరుశురాముడు, బొగ్గుల సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ పాలకొండు రాజారెడ్డి పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారాలు చేయడం బాధాకరం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: 18 ఏళ్లుగా తనకు అప్పుడు, మిత్రుడైన సుబ్బారావు మృతి చెంది ఉంటే తనపై తప్పుడు ప్రచారాలు చేయడం బాధాకరం అని మున్సిపల్ వైస్‌చైర్మెన్ బంగారు రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్దానిక 4వ వార్డులోని వైసీపీ కార్యాల యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బంగారు రెడ్డి మాట్లాడుతూ సుబ్బారావు కేవలం చిన్న వ్యాపారస్ధుడు అని కోట్లల్లో అప్పులు తెచ్చే శక్తి సుబ్బారావుకు లేదని, అలాంటి వ్యక్తికి రూ.12కోట్లు ఎవరిస్తారు అని అన్నారు. తమకు తెలిపిన సమాచారం మేరకు అతనికి రూ.25లక్షల నుంచి 30లక్షల వరకు సొంత అప్పుడు ఉన్నట్లు తెలిసిందని, వారి కుటుంబంలో మరో రూ.20లక్షలు బాకీ ఉన్నట్లు తెలిసిందన్నారు. అలాంటి పరిస్థితి ఉంటే రూ.12కోట్లు అప్పులు తెచ్చి మాకు సుబ్బారావు ఎలా ఇస్తాడని ప్రశ్నించారు. తన మిత్రుడు సుబ్బారావు మృతి చెందిన బాధలో ఉంటే అతనిపై అసత్య ప్రచారా లతో కూడిన కధకాలను వాట్స్‌ఆప్ గ్రూపుల లో రావడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఆయనకు అంత అప్పు ఎలా ఇస్తారో ఆలోచించకుం డా తప్పుడు కధనాలు ప్రచురించడం బాధాకరం అన్నారు. ఎన్నికల సంధర్భంలో సుబ్బారావు ప్రచారం పై ప్రచారం జరుగుతున్నట్లు మే 1 నుంచి పోలింగ్ తేది మధ్య కాలంలో ఎవరి దగ్గరైనా డబ్బు లు తీసుకొని బాండు రాయించి ఉంటే, అప్పు తీసు కొని ఉంటే ఆ వివరాలు ఆర్యవైశ్య సభ ముందుకు తెస్తే తాము ఆ డబ్బు కట్టేందుకు సిద్దం అన్నారు. అనవ సరంగా విమర్శలు, ఆరోపణలు చేయొద్దని కోరారు.

కోడ్ ముగిసిన ముసుగు తొలగించలే..

నిద్రావస్థలో అట్లూరు మండల అధికారులు

విశాలాంధ్ర-అట్లూరు : ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఈనెల జూన్ ఆరో తేదీన ముగిసిన అట్లూరు మండల అధికారులు ఎలక్షన్ కమిషన్ నిబంధనలను పాటించి అప్పటికి మండలంలో వివిధ గ్రామాల్లో రాజకీయ పార్టీ నాయకుల విగ్రహా లకు ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు అట్లూరు మండల అధికారులు పాటించారని నేడు బుధవారం నాటికి ఎన్నికల కోడ్ ముగిసి ఆరు రోజులు జరిగినప్పటికీ కూడా మండల అధికారులు దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ముసుగు తీయకుండా ఉండే విగ్రహ దృశ్యం విశాలాంధ్ర విలేకరి కంటప డింది, సదరు ముసుగు విషయం అట్లూరు మండల ప్రజలు కూడా విగ్రహానికి ముసుగు తీయలేదని వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే అట్లూరు క్రాస్ రోడ్ వద్ద ఉన్న దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి సంబంధిత ప్రభుత్వం అధికారులు ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు పాటిస్తూ ఎన్నికల కోడ్ ముగిసినప్పటికీ నిద్రావస్థలో ఉన్నారని అట్లూరు మండల వైఎస్ఆర్సిపి అభిమానులు కార్యకర్తలు గోషిస్తున్నారు.

ప్రమాణస్వీకారంలో తెలుగు తమ్ముళ్ల సందడి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేపట్టిన సంధర్భంగా బి.మఠం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మఠం టౌన్‌లో భారీగా బాణాసంచారాలు, మిఠాయిలు పంచుకొని కేక్‌ను కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సంధర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు ముడమాల పోలిరెడ్డి, ఎల్లటూరు సాంబశివారెడ్డి, శ్రీయపురెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణస్వీకారాన్ని చేయడం ప్రజల్లో పండుగ వాతావరణంగా ఉందని, గత 5సంవత్సరాలుగా రాష్ట్రం అభివృద్ధిలోకి వెనక్కి వెల్లిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, పరిశ్రమలు వస్తాయని అన్నారు. టీడీపీని ఆదరించిన ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మైదుకూరు ఎమ్మెల్యేగా పుట్టా సుధాకర్ యాదవ్‌ను గెలిపించిన మఠం మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గురవయ్య, పెంచల్‌రెడ్డి, బాలకృష్ణ, బోలా శ్రీనివాసులు, నారాయణ, చలపతి, శివారెడ్డి, పురుషోత్తంరెడ్డి, రఘురామయ్య, విజయ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

షాపింగ్ రూముల నిర్మాణానికి త్వరలో శ్రీకారం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ పరిధిలో ఉన్న షాపింగ్ రూములను త్వరలో నిర్మాణానికి శ్రీకారం ఏర్పాట్లను చేయడం జరుగుతుందని జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ మరియు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం ఆలయ ఫిట్‌పర్సన్ శంకర్ బాలాజి బుధవారం ఆలయ పరిధిలో ఉన్న రూముల ఏర్పాట్లకు శ్రీకారం చుడతామని, షాపులో యాజమాన్యాలు అంద రూ సహకరించి సహాయ సహకారాలు అందిస్తే పనులు వేగవంతంగా చేస్తామని శిధిలావస్థలో ఉన్న రూములను అభివృద్ధికి నోచుకునే విధంగా చూస్తామని అన్నారు. షాపులు యాజమాన్యాలతో మాట్లాడి వివిధ రాష్ట్రం నలు మూలల నుండి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అందరూ సహకరించే పనులు వేగవంతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఇప్పటికే శిధిలావస్థల్లో ఉన్న రైములను వ్యాపారస్థులు ఇబ్బందులు పడకుండా రూములను ఏర్పాటుచేసి దేవస్థానికి వచ్చే భక్తులకు కూడ సుందరంగా ఉండే విధంగా తీర్చిదిద్దుతామని, వ్యాపారస్థ లను దృష్టిలో పెట్టుకొని మఠం అభివృద్ధి చెందే విధంగా అందరూ సహకరించాలని అన్నారు. అతి త్వరలో పనుల ను ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

అనాథ శరణాలయంలో మిఠాయిలు పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రంలో రాక్షస పాలనకు అంతం పలికి నాలుగవ సారి ప్రజా పాలనకు శ్రీకారం చుట్టిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్స వం సందర్భంగా పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి, స్థానిక విధ్యార్థి అనాధ శరణాలయంలోని బాలబాలికలకు మిఠాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి యువసేనా సమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సీజె వెంకటసుబ్బయ్య, గౌరవాధ్యక్షుడు డా.వీరాంజ నేయులు, కడప పార్లమెంటరీ ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.మల్లికార్జున, కడప పార్లమెంటరీ బీసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.సుబ్బరాజు, నందమైరి యువసేనాసమితి కార్యదర్శులు సిజె సమర, డా.మచ్చా నాగభూషణం(అఖండ), గంగుల కృష్ణ చైతన్యరెడ్డి, కార్య వర్గ సభ్యులు ఎం.ఆంజనేయులు, కె.దస్తగిరి, ఎన్. సుబ్బ య్య, మురళీ, సతీష్, అనాధ శరణాలయ నిర్వాహకుడు విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని కలిసిన బీజేపీ నేతలు

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లిరాంప్రసాద్ రెడ్డి ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన బిజెపి నాయకులు డాక్టర్ పాలగిరి శ్రీనివాసరాజు, రాయచోటి అసెంబ్లీ బిజెపి కో కన్వీనర్ నిర్మల్ కుమార్, చమర్తి మహేశ్వర రాజు, ఈరోజు విజయవాడలో జరిగిన ప్రమాణ స్వీకారో త్సవం హాజరై రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న మండిపల్లిరాంప్రసాద్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజే సి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశా రు. పేదల పక్షపాతియిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయ చోటి ప్రాంత అభివృద్ధికి, కృషి చేయాలని తెలియజేశారు.

రాజంపేట మున్సిపాలిటీలో చెట్లకు రక్షణ కరువు

విశాలాంధ్ర -రాజంపేట: పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు అనే సూక్తిని విడనాడి రాజంపేట మున్సిపాలిటీలో రహదారులకు పక్కన ఉన్నటువంటి భారీ వృక్షాలను ఎలాంటి అనుమతులు లేకుండానే కొందరు రోడ్లపై ఉన్నటువంటి చెట్లను నరికేస్తున్నారు. ఇందుకు నిదర్శనమే పట్టణ కేంద్రంలోని జిల్లా అటవీ శాఖ కార్యాలయం వద్ద ఉన్నటువంటి స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ వద్ద భారీ వృక్షాన్ని మంగళవారం సాయంత్రం ఎలాంటి అనుమతులు లేకుండా నరికేసి కొయ్య మిషన్ కు తరలించారని పట్టణ ప్రజలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. వివిధ కార్యకలా పాల పై బ్యాంకు దగ్గరికి వచ్చే ప్రజలకు ఈ భారీ వృక్షం ఎంతో మందికి నీడను ఇచ్చేదని, ఒక్కసారిగా భారీ వేప చెట్టును నరికి వేయడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహదారులకు పకనే ఉన్నటువంటి భారీ వృక్షాల కింద ఎంతోమంది చిరు వ్యాపారులు వ్యాపారం చేసుకుని జీవనాన్ని సాగిస్తున్నారు.

ఇటువంటి నేపథ్యంలో రోడ్ల పక్కన ఉన్నటువంటి భారీ వృక్షాలను ఎలాంటి అనుమతులు లేకుండా నరికి వేయడంపై ప్రజలు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. స్టేట్ బ్యాంకు వద్ద ఉన్నటువంటి భారీ వృక్షాన్ని కొందరు రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులకు తెలియకుండానే గుట్టు చప్పుడు కాకుండా కోత మిషన్ తో మొదల వరకు కోసేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సత్వర చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

విశాలాంధ్ర -మదనపల్లి : బడి ఈడు పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠి చర్యలుతప్పవని మండల కోఆర్డినేటర్ రాదమన్నా రు. బాల కార్మికుల వ్యతి రేక దినోత్సవం సందర్భం గా బుధవారం గాంధీ పురం బిసినికొండ చలపతి కాలనీ టీఎన్ఆర్ కాలనీ సైదాపేట ప్రాంతాల్లో ర్యాలీలు అవగాహన సదస్సులు ఫోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 6 నుండి 6 నుండి 18 సంవత్సరాల లోపు పిల్లలు పాఠశా లలో ఉండాలన్నారు అంతేకానీ పనిలో బయట ఉండరాదు అన్నారు. బడి ఈడు పిల్లలను పాఠశాలకు పంపకుండా పనికి పంపితే విద్యార్థుల తల్లిదం డ్రుల పైన కూడా చట్టపరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది అన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులు అన్నారు. విద్యతోనే మనిషికి ఉన్నత అవుతారని అన్నారు. ప్రతి విద్యార్థి బడిబాట పట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోర్టు సిబ్బంది నరసింహులు స్వర్ణఅల్తాఫ్ లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ రాఘవేంద్ర బుక్ ట్రేడర్స్ నూతన షాప్ ప్రారంభం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లి మండలంలో వేంపల్లి రోడ్డులో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి గుడి ఎదురుగా శ్రీ రాఘవేంద్ర బుక్ ట్రేడర్స్ వారి నూతన షాపు ఘనంగా ప్రారంభించబడింది. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, అన్ని రకాల ఆఫీసులకు కావలసిన పుస్తకాలు, గైడ్లు, స్టడీ మెటీరియల్, స్టేషనరీ వస్తువులు సరసమైన ధరలకు లభిస్తాయని షాపు యజమాని కె. వెంకటేశ్వర్లు తెలియజేశారు. కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కడియా ల వెంకట సూర్యప్రసాద్ షాపును ప్రారం భించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ టు జడ్ విశ్వనాథ్, డాక్టర్ షఫీ నాయక్, కావలి అంజి, రెడ్డి శేఖర్, భాస్కర్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హెల్పింగ్ మైండ్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర- మదనపల్లి: నీరుగట్టువారి పల్లి టొమోటో మార్కెట్ వద్ద హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో రాటకొండ విజయ్ భాస్కర్ నాయుడు పుట్టినరోజు సందర్భంగా అన్నదాన వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా రాటకొండ విజయ్ భాస్కర్ నాయుడు మాట్లాడుతూ మదనపల్లి చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎన్నో సేవలు అందిస్తున్న హెల్పింగ్ మైండ్స్ సేవలు అభినందనీయమని, తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆర్భాటాలు లేకుండా టొమాటో మార్కెట్ వద్ద కర్షక,కార్మికులు యొక్క ఆకలి తీర్చాలని అన్నదాన వితరణ నిర్వహించినట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో రాటకొండ రోజా సెల్వమని,రాటకొండ శ్రావ్య,పురందర్,హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్,సభ్యులు సాదిక్,సాంబ తదితరులు పాల్గొన్నారు

పేదలను ఆదుకున్న ఫాదర్ కంబ్లిష్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లాలో కతోలిక క్రైస్తవ బీజాలు నాటి అవి విస్తారంగా ఫలించుటకు అహర్నిశలు కృషిచేసిన మరియాపురం వ్యవస్థాపకులు స్వర్గీయ ఫాదర్ కంబ్లిష్ ను, జిల్లాలోని కతోలిక విశ్వాసుల గుండెలలో కొలువై ఉన్నారని, శాంతి సేవా సొసైటీ వ్యవ స్థాపక అధ్యక్షులు మడగలం ప్రసాద్ అన్నారు. బుధవారం ఫాదర్ కంబ్లిష్ 55 వ, వర్ధంతిని పురస్కరించు కొని మరియాపురంలోని ఆయన ఘాట్ నందు సొసైటీ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫాదర్ కంబ్లిష్ అత్యంత దూరదృష్టం కలిగి 90 సంవత్స రాలకు పూర్వమే నేటి ప్రస్తుత అవసరత లను గుర్తించి ఇప్పటికే కావలసినంత స్థలాన్ని ఆయన ఆ రోజుల్లోనే సేకరిం చారని, కంపలు ముళ్ళ పొదలతో నిండిన ఒక నిర్జన ప్రదేశనికి మరియాపురం అని నామకరణం చేసి అంచలంచల అభి వృద్ధికి కారకుడయ్యా డని ఆయన కొనియా డారు. లండన్ దేశంలో పుట్టి పెరిగిన ఆయన, దేశం కానీ దేశంలో భాష కానీ భాషను నేర్చుకొని కరువు ప్రాంతమైన రాయలసీ మ ముఖ్యంగా కడప జిల్లాలో పేదలను ఆదరించి వారికి కూడు గూడు విద్య వైద్యం ఉపాధి మొద లైనవి అందించి పేదల కుటుం బాలలో తండ్రి బాధ్యతను తీసుకున్నారని ఆయన తెలిపారు. ప్రస్తుత రోజులలో కంబ్లిష్ వారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఒక లక్ష్యంతో అభివృద్ధి ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేస్తూ ప్రజల ఆదరభిమానాలను పొందుకోవాలని ఆయన ఆ విధంగా చేశారు కనుకనే ఆయన మరణించి ఐదు పదులు దాటినను ఆయన ప్రజల మనసులలో చిరస్మరణీ యంగా నిలిచిపో యారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అయ్యూరి అబ్రహం, ఉపదేశి గ్రగోరి, ప్రకాష్, పాల్గొన్నారు.

... టీడీపీ నేతల సంబరాలు

(మొదటి పేజీ తరువాయి) మంత్రి పదవిని ఇవ్వడం జరిగిందని తెలిపారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయు డు సహకారంతో ఎమ్మెల్యే రాంప్రసాద్ రెడ్డి నాయకత్వంలో రాయచోటి అభివృద్ధి నూటికి నూరు శాతం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా జరుగుతుందని తెలిపారు. గడచిన ఐదు సంవత్సరా లలో మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి నాయక త్వంలో రాయచోటి నియోజకవర్గం ఏరకంగా అభివృద్ధి చెందలేదని ప్రజలకు మరొకసారి గుర్తు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబునాయుడు కి మరియు ఆయన సహచర మంత్రి వర్గానికి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పకీరయ్య, కావలి అంజి, సంజీవరాజు, రెడ్డప్ప రెడ్డి, వెంకటేశ్వర్లు, రవి, మస్తాన్, కొలిమి రెడ్డి, ఆదిమూలం రెడ్డి శేఖర్, గణేష్, రామచంద్ర, వేమిరెడ్డి మురళీమోహన్ రెడ్డి, కిట్టు, కావలి రమణ, ఓబులేసు, శివారెడ్డి, టిడిపి కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సంబరాల్లో తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి నియోజకవర్గం ప్రజల చిరకాల స్వప్నం అమాత్య యోగం మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రూపంలో రావడంతో నియోజకవర్గ ప్రజలకు మరియు తెలుగు తమ్ముళ్ల ఆనందాలకు అవధులు లేవనే చెప్పవచ్చు ఆయన స్వగ్రామం అయిన చిన్నమండెం మండలం లో తమ ప్రాంత వాసికి రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం కల్పించడంతో మండల కేంద్రంలోని మఖాన్ వద్ద ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ ద్వారా రాముడు ప్రమాణస్వీకారం చేస్తుండగా ఆయన అభిమానులు తెలుగు తమ్ముళ్లు బాణా సంచాలు పేలుస్తూ.... కేక్ కట్ చేసుకుని మిఠాయిలు తినిపిస్తూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు రాయచోటి రాముడి అడ్డ అంటూ,మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యే తాలూకా అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న రాయచోటిని మన మాస్ లీడర్ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాష్ట్రానికే పరిచయం చేశాడని సంబరాలు చేసుకున్నారు మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో బాణ సంచాలు పేల్చుకుంటూ సంబరాలు చేసుకున్నారు కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయ కులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ఐదేళ్ల రాక్షస పాలన భరించాం:టిడిపి

విశాలాంధ్ర-ముత్తుకూరు: రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలనను ఐదేళ్లపాటు ప్రజలు భరించాల్సిన దుస్థితి నెలకొందని, ప్రస్తుతం నేటి నుండి రాష్ట్రంలో రామరాజ్యం ప్రారంభమైందని టిడిపి తిరుపతి పార్లమెంట్ ఇంచార్జ్ కొత్తపల్లి రమేష్ కుమార్ తెలిపారు. బుధవారం అమరావతి రాజధానులో జరిగిన రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం ను ఎల్ఈడి స్క్రీన్ ను బ్రహ్మదేవం లో ఏర్పాటుచేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని నేరుగా తిలకించే విధంగా ఆయన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం కొత్తపల్లి రమేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో గడిచిన ఐదేళ్లు తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు అనేక వైకాపా దుర్మార్గాలకు బలైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వైకాపా ప్రభుత్వం తెలుగుదేశాన్ని చెందిన అనేకమంది పై అక్రమ కేసులు బనాయించడమే కాకుండా, కొందరి పై దాడి చేసి గాయపరచడం, మరికొందరిని చంపివేయడం వంటి దుర్మార్గాలకు పాల్పడిం దన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం లో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ని ప్రశ్నించిన ప్రతిసారి అక్రమ కేసులు బనాయించాడని తెలిపారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నియోజక వర్గంలోని నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటూ నిరంతరం వారికి ఎదురయ్యే సమస్యలపై అధికార పార్టీతో పోరాటం చేస్తూనే వచ్చాడని ఆయన గుర్తు చేశారు. ఇకనుండి రాష్ట్రంలో అందరికీ మంచి రోజులు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి రమేష్ కుమార్ ను స్థానిక నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కలికి మధుసూదన్ రెడ్డి, బొబ్బేపల్లి అంకయ్య, పి న్నపనేని దయాకర్ రెడ్డి, పసుపులేటి ప్రసాద్, మారు బోయిన వెంకటరమణయ్య, అలిముత్తు, ఉప్పల ప్రసాద్, దాసరి రామకృష్ణ, రాము, వినుకొండ శ్రీనివాసులు, షేక్ బాబు, బద్రి, శివప్రసాద్, సురేష్, మురళి పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారానికి వెళ్లిన మండల నాయకులు

విశాలాంధ్ర-ముత్తుకూరు: అమరావతి లో జరిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవానికి మండలం నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారని పార్టీ మండల అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి బుధవారం తెలిపారు. ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రిగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ప్రమాణ స్వీకారం అయిన వెంటనే మరో 23 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నెల్లూరు జిల్లాకు చెందిన పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డిలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారని ఆయన తెలిపారు. పొట్టింపాడుకు చెందిన విజయులు రెడ్డి, శ్రీహరి, పంటపాలెం చెందిన పల్లం రెడ్డి సత్యనారాయణ రెడ్డి లు పాల్గొన్నారు. అలాగే మండలం నుండి ఒక బస్సులో ప్రమాణస్వీకారం అధికారికంగా వెళ్లినట్టు కూడా ఆయన తెలిపారు. అలాగే మండలానికి వివిఐపి గ్యాలరీలో కూర్చొని ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని చూసేందుకై 18 పాసులు ఇచ్చినట్టు ఆయన తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కార్యాలయానికి వెళ్లి పలు అంశాలపై చర్చించడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే ఆయనకు అభినందనలు కూడా తెలపడం జరిగిందని తెలిపారు.

టీడీపీ ప్రమాణస్వీకారోత్సవ సంబరాలు

విశాలాంధ్ర-అనంతసాగరం: సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నేతృత్వంలో కూటమి బ్రహ్మాండమైన విజయం సాధించడంతో అట్టహాసంగా బుధవారం నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రారాష్ట్ర ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారోత్సవ సంబరాలు అనంతసాగరం మండల కేంద్రంలో ఇరువురు వర్గాలలోని టిడిపి నాయకులు చల్లా శివారెడ్డి, జావిద్ బాషా ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారోత్సవ సంబరాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రివర్గంలో చోటు సంపాదించి ప్రమాణ స్వీకారం చేసిన ఆనం రామనారాయణ రెడ్డి కు టిడిపి శ్రేణులు హర్షధ్వానాలతో చంద్రబాబుకు జేజేలు పలుకుతూ కేక్ కట్ చేసి అందరికీ పంచి పండగ వాతావరణాన్ని సృష్టించారు. చల్లా శివారెడ్డి మాట్లాడుతూ సైకో పాలను అంతమందించి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాలు మెచ్చే బ్రహ్మాండమైన పాలన వచ్చిందని అన్నారు. డీజే లతో, మేళతాలాలతో, టపాసులు కాల్చుతూ యువకులు ఉరకలేస్తూ, మిఠాయిలు పంచుతూ ప్రమాణ స్వీకారం చేసిన రాష్ట్ర నాయకులకు స్వాగతం పలుకుతూ హర్షధ్వనాలతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేత శ్రీనివాసులు రెడ్డి, బట్రెడ్డి జగన్మోహన్రెడ్డి, గౌసేబాషా,ఖలీల్ అమీర్,ఖాదర్ మస్తాన్, రామ్మోహన్ రెడ్డి, గోర భయ్యా, ఫక్రుద్దీన్, సైఫుల్లా, అల్తాఫ్, మస్తాన్ ,ముఖేష్, రామిరెడ్డి నజీర్,కిరణ్ కుమార్, బొర్రా బాబు తదితరులు పాల్గొన్నారు.

తెదేపా సంబరాలు

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక పట్టణంలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా బుధవారం తెలుగుదేశం పార్టీ పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించింది. ఈ కార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ చింతలబోయిన బయన్న ఆధ్వర్యంలో జరిగింది. రాష్ట్రానికి 4వ సారి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో పెద్ద ఎల్సిడి స్క్రీన్ ఏర్పాటుచేసి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు వీక్షించారు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్కు శుభాకాంక్షలు సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం ద్వారా నియోజకవర్గ సమస్యలు తీరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ రియాజ్ ఎస్సీ నాయకులు నల్లిపోగు రాజా నరసింహులు తెలుగు యువత అధ్యక్షులు సందాని తెదేపా నాయకులు చింతలబోయిన శివకృష్ణ సజీల్ హరీష్ ఓబుల్రెడ్డి ఖాన్స మహబూబ్బాషా మట్ల రామయ్య లక్ష్మయ్య అలీ జాన్రియాజ్ తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

స్టూడెంట్ కిట్స్లను పంపిణీ చేసిన ఎంఈఓ



విశాలాంధ్ర-అనంతసాగరం : విద్యార్థుల భవిష్యత్తుకు బంగారుబాట వేస్తూ అనంతసాగరం మండల కేంద్రంలో బుధవారం స్థానిక మండల ఎంఈఓ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్టూడెంట్ కిట్స్ ను టీజేఎన్ జెడ్పీ హైస్కూల్ నుండి మండలంలోని పలు పాఠశా లలకు ఆటోల ద్వారా విద్యార్థుల కిట్లను సి.ఆర్.పి ల సహకారంతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ స్కూల్ లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు పోటీ పడడానికి, విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దడానికి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.

విద్యుత్ కాంతులతో వెలుగు కార్యాలయం

విశాలాంధ్ర - రాపూరు : ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభవేళ రాపూరు మండలం లోని ప్రభుత్వ కార్యాలయాలువిద్యు త్ దీపాలంకరణ లతో ముస్తాబైయి నాయి. రాపూరు వెలుగు కార్యాలయాన్ని ఎపిఎం మాదవి ఆధ్వర్యంలో రంగు రంగుల విద్యుత్ దీపా లంకరణతో ముస్తాబు చేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీప కాంతులతో నూతన శోభను సంతరించుకున్నాయి. మంగళవారం రాత్రి మండల కేంద్రంలోనిఎంపీడీవోకార్యా లయము వెలుగు సంఘమిత కార్యాలయము,సచివాలయాలు పంచాయతీ కార్యాలయము ఉదయం స్థానిక వెలుగు కార్యాలయంలో రంగు రంగుల దీప కాంతుల తో మెరిసిపోయాయి. బుధవారం ప్రమాణస్వీకారాన్ని బుల్లితెరపై ప్రతిఒక్కరు తిలకించారు.

ప్రమాణ స్వీకారం మహోత్సవం జరుపుకుంటున్న అభిమానులు

విశాలాంధ్ర-కలిగిరి : ఈ రోజు తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయుచున్న శుభసందర్భంగా ఈరోజు మన ఉదయగిరి నియోజక వర్గం కలిగిరి మండలం కలిగిరి ఎమ్మార్వో ఆఫీస్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయుచున్న నారా చంద్రబాబు నాయుడుకి మరియు మన ప్రియతమ నేత ఉదయగిరి నియోజకవర్గ శాసన సభ్యులుగా ఎన్నికైన మన ప్రియతమ నేత కాకర్ల సురేష్కి శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలియజేస్తూ బాణాసంచాల కాల్చి తెలుగుదేశం పార్టీ జెండాలు కట్టి చందాల రెపరెపలాడించి తెలుగుదేశం పార్టీ మీద ఉన్న అభిమానం చాటుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 249 వ బూత్ ఇంచార్జ్ చల్లా వెంకీ, నాయకులు మూడ హజరత్,మరియు చల్లా ఏడుకొండలు, చల్ల శ్రీనివాసులు,శీలం వెంక రెడ్డి, చిట్టేటి హేమంత్ కుమార్, వల్ల పవన్ కుమార్, చల్ల ప్రకాష్, కత్తుల శంకర్, టిడిపి నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు భారీ ఎత్తున పాల్గొని వేడుకొలను జరుపుకున్నారు.

ఘనంగా చర్చ్ వార్షికోత్సవం

విశాలాంధ్ర- ఉదయగిరి: మండల పరిధిలోని సర్వరాబాద్ తెలుగు చర్చ్ పదవ వార్షికోత్సవ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సంఘ కాపరి రెవరెండ్ డాక్టర్ కొంగలేటి జయరావు ఆధ్వర్యంలో నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వరాబాద్ లో మొదటిగా చెట్టు కింద ప్రార్థన కూడిక ప్రారంభమైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చర్చ్ నిర్మించుకొని తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవ సంవత్సరంలో ప్రవేశిస్తున్న శుభ సందర్భంగా ఈ యొక్క కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. లోక రక్షకుడు యెహోవా ఈ గ్రామాన్ని ఎంతగానో ఆశీర్వదించారని వివరించారు. మరెన్నో అద్భుత కార్యాలు ఈ గ్రామానికి ప్రభు చేయబోతున్నారని మెండైన దీవెనలు కుమ్మరించి మిక్కిలిగా దీవించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ లాజరస ఏసుదాసు సంఘ పెద్ద గొల్లపల్లి సాల్మన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారం చేసిన వారికి అభినందలు

విశాలాంధ్ర -రాపూరు : రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబునాయుడుకి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న పవన్ కళ్యాణ్కి, ఆనం రామనారాయణ రెడ్డికి శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న కురుగొండ రామకృష్ణకి ఇతర నియోజకవర్గ మంత్రులకు శాసనసభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ వెంకటగిరి నియోజకవర్గ రాపూరు మండల టిడిపి ప్రముఖులు చెన్ను తిరుపాల్ రెడ్డి నేతృత్వంలో స్థానికులు తె లుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ముక్తార్, ఆధ్వర్యంలో ఎఎంసి వైస్ చైర్మన్ గంగి శెట్టి వేంకటేశ్వర్లు పాల్గొ ని భారీ కేక్ కట్ చేసి భాణాసంచార టపాసులు కాల్చి తెలుగుదేశం పార్టీ మహాకూటమి కార్యకర్తల సమక్షంలో పాత బస్టాండ్ సెంటర్లో కెక్ కట్ చెసి యువత కేరింతలతో ఘనంగా సంబరాలు జరుపుకొన్నారు ఈ కార్యక్రమంలో గజరా వేణుగోపాల్, అహ్మద్, సికిందర్, ఫైరోస్, ఆశిక్, బాలకృష్ణ, నూరు, నరేంద్ర, కృష్ణ, మహేష్, సంకల పాపయ్య, ఆసిఫ్, చంద్ర, నరేష్,సుభాని, రాజా ,గౌస్ మరియు సిద్దయ్య యూత్ తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

14న సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో అర్జీల స్వీకరణ

విశాలాంధ్ర -ఓలేటివారిపాలెం: కందుకూరు సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ నెల 13న జరగవలసిన ఫిర్యాదుదారుల అర్జీల స్వీకరణ కార్యక్రమం అనివార్య కారణముల వలన ఈ నెల 14కు మార్చడమైనది. ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 2.00 వరకు వలే టివారిపాలెం మండల పరిషత్ కార్యాలయము మీటింగ్ హాల్ నందు జరుగునని తెలియజేయడమైనది. సదరు మార్పును గమనించాలని ఓలేటివారిపాలెం తహసిల్దార్ ఎంపీడీవో తెలియజేశారు

పాఠశాలలకు స్టూడెంట్ కిట్స్ పంపిణీ

విశాలాంధ్ర-ఉదయగిరి: మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలకు బుధవారం స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగింది పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్టాక్ పాయింట్ నుంచి మండలంలోని అన్ని పాఠశాలలకు వాహనాల ద్వారా స్టూడెంట్ కిట్స్ తరలించారు పాఠశాలల పునర్ ప్రారంభం రోజున విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ అందజేయాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆయన సూచించారు స్థానిక ప్రాథమిక పాఠశాల (మెయిన్) ప్రధానోపాధ్యాయులు ఎస్.కె ఎండి గౌస్ గారికి స్టూడెంట్ కిట్స్ ను అందిస్తూ పేరెంట్స్ కమిటీని ఆహ్వానించి ప్రతి విద్యార్థికి స్టూడెంట్ కిట్స్ ను అందించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిఆర్ ఎంటీలు పాల్గొన్నారు.

ఏపి ఎంసెట్ ఫలితాలలో

బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల ర్యాంకులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం విడుదలైన ఏపీ ఎంసెట్ పరీక్షా ఫలితాలలో కందుకూరు బిఆర్ ఆక్స్ ఫర్డ్ ఐఐటి %ూ% మెడికల్ అకాడమీ (జూనియర్ కాలేజీ) విద్యార్థులు అద్భుత ఫలితాలతో రాష్ట్రస్థాయి ఉన్నత ర్యాంకులు సాధించారని ఆక్స్ ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు తెలిపారు. ఎం పీ సీ విభాగంలోలి టాప్ ర్యాంకులు సాధించిన మా విద్యార్థులు ఏ .శ్యామ్ సిద్విలాస్-(1042) ఏ .మణి కిషోర్ -(3908) సిహెచ్ .కౌశిక్-(4152)వి టి వి రామ చౌదరి-(4588) కె. అఖిలేష్ -(4675) ఎస్.కె.నజీర్ బాషా-(6988) ఎంబి మోహన కృష్ణ- (7436) .యు. బ్రహ్మ తేజ-(8020) .ఎం. శివాత్మిక-(8657) కె.ఏంజెలినా చార్లెస్-(10262) వి మానిక ప్రణతి - (10749) .ఆఫ్రిక్ - (11014) వి. శ్రీహిత - (11626) యం. మనోజ్ కుమార్ - (12503) పి. స్మైలీ - (14008) యం.నేస్మశ్రీ - (14701) టి. నిషాంత్ - (14915) బైపిసివిభాగంలోలి టాప్ ర్యాంకులు సాధించిన మా విద్యార్థులుఎస్.కె.సుహానా హఫ్ జా (9384) ఎస్.జెస్సికా సాల్వేజ్ -(9543) ఎస్.కె.లీనా మహీన్-(9705) అటు జాతీయస్థాయి పరీక్షల్లోనూ, ఇటు రాష్ట్ర స్థాయి పరీక్షల లోనూ అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులను,కృషి చేస్తున్న అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించిన బి ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు,తదితర ఉపాధ్యాయ సిబ్బంది. పాల్గొన్నారు

ఆనంద వీక్షణం

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: బుధవారం కందుకూరు పట్టణంలోని శ్రీ వెంగమాంబ కళ్యాణ మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడి తెరపై ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఉత్సాహంగా తిలకిస్తున్న ప్రజలు. ప్రమాణ స్వీకార కార్యక్రమం పూర్తయ్యేంతవరకు చూపు మరలచకుండా ఆసక్తిగా కార్యక్రమాన్ని ప్రజానీకం వీక్షించింది.

వైసిపి నాయకులపై దాడులు : ఎంపీవిజయసాయిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : ఢిల్లీలోని ఎంపి విజయ సాయిరెడ్డి నివాసంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపిల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోతెలుగుదేశం పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై దాడులరాష్ట్రంలో జరుగుతున్న హింసపై సుదీర్ఘంగా చర్చించి అనంతరం మీడియాతో మాట్లాడిన ఎంపీలు విజయసాయిరెడ్డి, వైవి సుబ్బారెడ్డి, మిథున్‌రెడ్డిలు వైఎస్ఆర్సీపీ ఎంపీలు అందరంప్రధానికి, రాష్ట్రపతికి, హోంమంత్రికి, జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నామన్నారు .ఏపీలో టీడీపీ చేస్తున్న అకృత్యాలను, వైఎస్ఆర్సీపీ కార్యకర్తలే లక్ష్యంగా చేస్తున్న దాడుల గురించి చెప్పాం. అత్యంత భయానక పరిస్థితులు ఏపీలో నెలకొన్నాయిమాపైనే దాడులు చేస్తూ, మేము దాడులు చేస్తున్నట్టు వక్రీకరిస్తున్నారు. చంద్రబాబు పాలన ఆటవిక పరిపాలన అన్నట్టుగా ఉంది వీడియో దృశ్యాలు చూస్తే మీకే అర్థమవుతుంది. టీడీపీ నేతలు, గూండాలు చేస్తున్న దాడుల గురించి తెలుస్తుందిదాడుల్లో గాయపడి ఫిర్యాదు చేస్తున్నా సరే కేసు తీసుకోడానికి పోలీసులు భయపడుతున్న పరిస్థితి నెలకొంది చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ముందే ఇలాంటి పరిస్థితి నెలకొంది. ఎన్నికల సమయంలోఎన్నికల తర్వాత కూడా వైఎస్ఆర్సీపీ శ్రేణులు లక్ష్యంగా ఈ దాడులు చేస్తున్నాయిటీడీపీ ప్రభుత్వం అంటే గూండాగిరి అన్నట్టుగా తయారైంది. ప్రమాణ స్వీకారానికి ముందే ఉద్దేశపూర్వ కంగానే ఈ తరహా దాడులకు చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ప్రమాణ స్వీకారం తర్వాత జరిగే హింసకు బాధ్యత వహించాల్సి ఉంటుంది కాబట్టి ఆలోగా ఈ హింసకు తెరలేపారు. మీ కుటుంబ సభ్యులు ఈ బాధ అనుభవిస్తే ఎలా ఉంటుందో ఆలోచించమని చంద్రబాబుకు చెబుతున్నాముఇది చంద్రబాబు, లోకేష్ సృష్టించిన రక్తచరిత్ర 1999లో, 2014లో, ఇప్పుడు 2024లో కూడా బీజేపీ వల్లనే చంద్రబాబు అధికారంలోకి వచ్చారు రాష్ట్రంలో జరుగుతున్న హింసకు ప్రభుత్వంలోభాగస్వామ్యంలో ఉన్న బీజేపీ కూడాబాధ్యత వహించాల్సి ఉంటుంది. నోరు ఎత్తలేని మధ్యతరగతి, దిగువ తరగతుల జనంపై టీడీపీ చేస్తున్న దాడులు హేయమైనవి. బీసీలను కూడా వదలడం లేదు. తమ వ్యతిరేకులను వెతికి వెతికి పట్టుకుని దాడులు చేసి, వీడియో రికార్డు చేసి సోషల్ మీడియాలో పెడుతున్నారు. బంగారంఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తెలుగుదేశం పార్టీ తగలబెడుతోంది. కూటమిలో బీజేపీ, జనసేన కూడా భాగస్వాములే.జరిగే హింసకు మీరు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. చివరకు సాక్షి సహా మరికొన్ని మీడియా సంస్థలప్రసారాలను అడ్డుకుంటున్నారు.కేబుల్ఆపరేటర్లను బెదిరిస్తున్నారు.27 సంఘటనను లిస్ట్ చేసి రాష్ట్రపతికి, ప్రధానమంత్రి నివేదిక రూపంలో పంపించాము పార్లమెంట్ లో టీడీపీకి 16 ఎంపీలు ఉంటే,వైఎస్ఆర్సీపీ కి15 ఎంపీలు ఉన్నారు. కేంద్రంలో బీజేపీకి బిల్లులు పాస్కావాలి అంటే మామద్దతు కూడా అని వార్యం. రాష్ట్రంలో ఓటమిపాలైనప్పటికీ.. పార్లమెంట్‌లో మా బలం టీడీపీతో దాదాపు సమానం. రాష్ట్రదేశ ప్రయోజనాలను దృష్టిలోపెట్టుకొని బిల్లులపైమా నిర్ణయాలు ఉంటాయి. వైఎస్ఆర్సీపీ దేశభక్తి కలిగిన పార్టీ. అంశాలవారీగా ప్రభుత్వానికి మద్దతు ఉంటుంది, అంతేతప్పమామద్దతుబీజేపీకి కాదు.రాష్ట్ర ప్రయోజనాలు, దేశ ప్రయోజనాలు కాపాడాల్సిన బాధ్యత మా పార్టీపై ఉంటుంది. దానికి తగ్గట్టే మా నిర్ణయాలు ఉంటాయి.ఇది ప్రజాతీర్పు. ఆ తీర్పునుఅన్నిపార్టీలుఅంగీకరించాలి. ఎన్డీఏ లేదా ఇండియా కూటమికి వచ్చినఓట్లు,సీట్లుకూడాప్రజాతీర్పులో భాగంగానే చూస్తాము.ఏపీలో ఎన్నికల్లో మా పార్టీ వైఫల్యంపై ఆత్మ పరిశీలన చేసుకుంటున్నాం చంద్రబాబు నాయుడు చేరని పార్టీ ఏది? ఒక్క వైఎస్ఆర్సీపీ తప్ప ప్రతి రాజకీయ పార్టీతో ఆయన జత కట్టారు.గతంలో కమ్యూనిస్టులతో, టిఆర్ఎస్ తో, జనసేనతో, బీజేపీతో,కాంగ్రెస్ తోఇలా అన్ని పార్టీలతో ఆయన జత కట్టారు అని రాజ్యసభసభ్యులు విజయ సాయి రెడ్డిఓ ప్రకటన ద్వారా తెలిపారు రాజకీయాల్లో గెలుపోటములు సహజం. రాజకీయాలు ఎన్నికల వరకే ఉండాలి.కానీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడంసరికాదు అని వైఎస్ఆర్సీపీ ఎంపీమిథున్ రెడ్డి.అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదు.ప్రజలు మీకు అనుకూలంగా తీర్పుఇచ్చారు. ప్రజలకు ఇచ్చినహామీలుఅమలు చేయండి ప్రజల్లో 40% ప్రజలు వైఎస్ఆర్సీపీ కి ఓటేశారు.ఈ విషయం మర్చి పోవద్దు ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నాం ఎంపీ వైవీ సుబ్బారెడ్డిచంద్రబాబు 2014-19 మధ్య అధికారంలో ఉన్నప్పుడు ఇలాగే రాక్షసపాలన కొనసాగిందిఇప్పుడు మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే అదే పాలనప్రారంభమైంది దాడులకు పాల్పడుతున్నా సరే పోలీసులు చోద్యంచూస్తున్నపరిస్థితులున్నాయి టీడీపీ దాడులకు తట్టుకోలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడు తున్నారు. కొందరు దాడుల్లో మరణించారు.కేంద్ర ప్రభుత్వ పెద్దలను ప్రత్యక్షంగా కలిసి రాష్ట్రంలో జరుగుతున్న హింస గురించి చెప్పే ప్రయత్నం చేస్తున్నాం. కానీ ప్రమాణస్వీకార కార్యక్రమాల నేపథ్యంలో బిజీగా ఉన్నారు దాడులకు గురైన వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ అండగా నిలబడుతుందిఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న దాడుల గురించి పార్లమెంటు ఉభయసభల్లో లేవనెత్తు తాము ప్రభుత్వ ఆస్తులను కూడా ధ్వంసం చేస్తున్నారు. విగ్రహాలపై దాడులకు దిగుతున్నారు. ఇంత జరుగుతున్నా. పోలీసులు చోద్యం చూస్తున్నారు తప్ప చర్యలు తీసుకోవడంలేదు అని ఎంపీలు అంతా ఈ విషయంపై రానున్న పార్లమెంటు సమావేశాలలో చర్చ కు అవకాశం ఇవ్వాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు.

చిలకపాటి మధు ఆధ్వర్యంలో కేక్ కటింగ్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: చంద్ర బాబు ప్రమాణ స్వీకార మహోత్సవ సంద ర్భంగా బుధవారం ఉద యం 21వ వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు చిలకపాటి మధు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిలకపాటి మధు బాబు, పి వెంకటేశ్వర్లు ,పి సుధీర్ కుమ్మరి, నారయ్య, సందీప్, శీను, మధిర మధు, నెల్లూరు సుబ్బారావు, కుమ్మరి నారయ్య, సుబ్రహ్మణ్యం పి సుబ్బారావు తదితరులు పాల్గొనడం జరిగింది.

కట్టువ పల్లిలో టిడిపి విజయోత్సవం

విశాలాంధ్ర-మను బోలు: రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీమళ్లీ అధికారం లోకి రావడం నాలుగో సారి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం చాలా ఆనందంగా ఉందని కట్టువపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎర్రటపల్లి మహేంద్ర అన్నారు. మండలంలోని కట్టువపల్లి గ్రామంలో బుధవారం ఉదయం ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎర్రటిపల్లి మహేంద్ర చిన్నా ఊమల్లి కార్జున రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విజయోత్సవ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వాళ్ల ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు చిన్నారులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పక్షవాతం నిర్ధారించేందుకు అధునాతన యంత్రం

ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ యామిని

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రత్యేకమైన అధునాతన కెరోటిడ్ డాప్లర్ వైద్య యంత్రం పరీక్ష ద్వారా పక్షవాతం ముందుగానే నిర్ధారించ వచ్చని, ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ యామిని అన్నారు.జిల్లా జర్నలిస్ట్ భవన్ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఆమె విలేకరుల సమావేశం నిర్వహించి, పలువురు జర్నలిస్టులకు ఉచిత పరీక్షల కార్డులనుపంపిణీచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో సుమారు 50ఏళ్లకు పైబడిన వారికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చేదని తెలిపారు. ప్రస్తుత సమాజంలో మానసిక ఒత్తిళ్ళ కారణంగా, వయసుతో సంబంధం లేకుండా, పలువురు చిన్న వయసులోనే పక్షవాతానికి గురవుతున్నారని తెలిపారు. బిపి, షుగర్ బారిన పడిన రోగులకు పక్షవాతం బారినపడే అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా జీవనవిధానంలో ఆహారపు అలవాట్లను క్రమబద్ధంగా తీసుకుంటూ ఉండాలని, తద్వారా రోగాల బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు. తెల్లన్నము తక్కువగా తీసుకుంటూ, ఆహారపు నియమాలను పాటించాలన్నారు. నెల్లూరు నగరంలో న్యూరాలజీకు సంబంధించి అధునాత పద్ధతుల్లో తయారు చేసిన కెరోటిడ్ డాప్లర్ యంత్రాన్ని పొగతోటలోని తమ యామిని న్యూరో కేర్ వైద్యశాలలో అందుబాటులో తీసుకొచ్చామని తెలిపారు రోగులకు అందుబాటుల ధరల్లోనే వైద్యసేవలు అందిస్తున్నామని తెలిపారు. ముందస్తు చర్యలలో భాగంగా యంత్రం ద్వారా వైద్యపరీక్షలను చేయించుకుంటే మంచిదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకుని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎండి.హర్షవర్ధన్ పాల్గొన్నారు

ఆనందోత్సాహాల మధ్య కూటమి నాయకుల సంబరాలు

విశాలాంధ్ర – చౌడేపల్లి : ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా జనసేన అని మంత్రిగా మరో 23 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కూటమినేతలు ఆనందోత్సాహాల మధ్య సంబరాలు చేసుకున్నారు కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద నారా చంద్రబాబు నాయుడు అనే నేను అనగానే మండలంలో సంబరాలు మిన్నంటాయి స్థానిక బస్టాండులో భారీ కేకులు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు అదేవిధంగా అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు బాణాసంచా పేల్చితూ తమ అభిమానాన్ని చాటుకున్నారు మండలంలో గల సచివాలయాలు ఆర్.బి.కె కేంద్రాలలోనూ ఎల్ఈడి స్క్రీన్ లపై వస్తున్న ప్రసారాలను ప్రజలందరూ ఏకాగ్రతతో వీక్షించారు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు నాయకులు పూల చంద్రమౌళి గద్దంవారిపల్లి వెంకటరమణ జంపాల శ్రీనివాసులు కార్తీక్ నారాయణరాజు అర్జున్ దొరస్వామి రెడ్డి ఆమనవట్టి శంకర భాస్కర్ రెడ్డి మనోహర్ గందోడి ప్రవీణ్ కుమార్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ముగిసిన గంగ జాతర

విశాలాంధ్ర – సోమల : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సోమల మండలం లో గంగ జాతర ప్రశాంత వాతావరణంలో ముగిసింది. ఈ క్రమంలో నిర్వాహకులు మాట్లాడుతూ ఆనవాయితీగా వస్తున్న గంగ జాతరను సంజంపేట ,పొదల కుంట పల్లి ,సూరయ్య గారి పల్లి ,ఇరికి పెంట తదితర గ్రామాల్లో గ్రామస్తులు భక్తులు అమ్మవారికి పొంగల్లు ,దివ్వెల ను తయారు చేసి ఆయా గ్రామ దేవతల కు సమర్పించారు. అనంతరం సోమల పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా చర్యలు తీసుకున్నారు. అనంతరం అమ్మవారు సాయంత్రం వరకు కొలువు తీరి భక్తులు కు దర్శనం ఇచ్చారు.అసాది వారి పాటలతో అమ్మవారిని సంతోష పరచి జల్లికి పోవడానికి మంగళ వాయిద్య లతో ,బాణా సంచాల తో అంగ రంగ వైభవంగా చర్యలు తీసుకున్నారు.మండలం లో ఆయా ప్రాంతాల్లో పండుగ సందడి నెలకొంది .సంతోషంగా బంధు మిత్రులు తో గ్రామాలు పులకించిపోయాయి.

చంద్రబాబు ప్రమాణస్వీకారాన్ని టీవీల్లో వీక్షణ

ప్రజల సౌకర్యార్థం ఎంపీడీవో ఆఫీసులో ప్రొజెక్టర్ ఏర్పాటు

విశాలాంధ్ర –గంగాధర నెల్లూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రివర్గ ప్రమాణ స్వీకారాన్ని స్థానిక ప్రజలు వీక్షించేందుకు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ప్రొజెక్టర్ ని అధికారులు ఏర్పాటు చేశారు. నారా చంద్రబాబు నాయుడు నాలుగవసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఆయనతోపాటు మంత్రివర్గ నీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరయ్యారు. వీటన్నిటిని ప్రజలు విజయవాడలో చూసేటందుకు వీల్లేదు అంత దూరం ఖర్చు పెట్టుకుని ప్రయాణాలు చేసేందుకు ప్రజలకు భారం అందు ఉద్దేశంతోనే ఎంపీడీవో కార్యాలయంలో పరిధిలోని పలు సచివాలయాల్లో టీవీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ సుధాకర్, ఏపీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి అంజాద్ బాషా, వీఆర్వో ఫాతిమా, సచివాలయం అధికారులు, సిబ్బంది ప్రజలు పాల్గొని వీక్షించారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారమహోత్సవాన్ని తిలకించిన ప్రజలు

విశాలాంధ్ర – పాకాల : బుధవారం జరిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని పాకాల ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో నాగేంద్రబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీవీ లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలు తిలకించారు.విజయవాడ కేసరపల్లిలో ఏర్పాటు చేసిన వేదికపై బుధవారం ఉదయం 11:27 గంటల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబు నాయుడు ప్రమాణం చేశారు.రాష్ట్ర గవర్నర్ చంద్రబాబు చేత ముఖ్యమంత్రిగా పదవి ప్రమాణం చేయించారు.చంద్రబాబుతో పాటు నారా లోకేష్,పవన్ కళ్యాణ్ తదితర రాష్ట్ర మంత్రులు కూడా ప్రమాణం చేశారు.పదవీ ప్రమాణ మహోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముఖ్య అతిథులు గా పాల్గొనగా కేంద్ర మంత్రులు,సినీ ప్రముఖులు పలువురు హాజరయ్యారు.ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని తిలకించడానికి పాకాల ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ క్రమంలో టీవీ ద్వారా ప్రసారమైన చంద్రబాబు పదవీ ప్రమాణ మహోత్సవ కార్యక్రమాన్ని మండల ప్రజలు,డ్వాక్రా మహిళలు,అధికారులు తిలకించారు.

బోయకొండ ధర్మకర్తల మండలి సభ్యుల రాజీనామా

విశాలాంధ్ర – చౌడేపల్లి : శక్తి క్షేత్రం బోయకొండ ధర్మకర్తల మండలి సభ్యులు రాజీనామా చేశారు ధర్మకర్తలి మండలి సభ్యులుగా ఉన్న బుద్ధమ్మ భారతి హైమావతిలు బుధవారం తమ రాజీనామా పత్రాలను ఈవో చంద్రమౌళికి అందించారు వైకాపా పరాజయం పాలైన సందర్భంగా నైతిక విలువలు పాటిస్తూ రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు ఇప్పటికే ఆలయ చైర్మన్ నాగరాజు రెడ్డి మరో ధర్మకర్త మండలి సభ్యుడు రాజేష్ లు రాజీనామా చేసి ఉన్నారు.

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

విశాలాంధ్ర – గంగాధర నెల్లూరు: మండలంలోని బాలగంగనపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ దొరస్వామిరాజు బుధవారం గుండెపోటుతో మరణించారు.ఈయన నాలుగు సార్లు సర్పంచ్ గా 1970 నుంచి 1990 వరకు పదవిలో ఉన్నారు. ఈయన కుమారుడు దేవరాజు బాలగంగనపల్లె సర్పంచ్ గా, ఆత్మ చైర్మన్ గా పదవిలో కొనసాగారు. దొరస్వామి రాజు మూడవ కుమారుడు అమెరికా లో ఉన్నందున అతను చేరుకోవడానికి గురువారం రాత్రి కి అవుతుందని, అందువల్ల దొరస్వామిరాజు మృతదేహానికి శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఆయన కుమారుడు దేవరాజు పేర్కొన్నారు.

ఘనంగా పెద్దకొండామర్రి లో గంగ జాతర

విశాలాంధ్ర – చౌడేపల్లి : పెద్దకొండా మర్రి లో బుధవారం ఘనంగా గంగ జాతరను నిర్వహించారు రెండు రోజులపాటు జరిగిన జాతరలో పలు కార్యక్రమాలు జరిగాయి మంగళవారం రాత్రి అమ్మవారి ఊరేగింపు తమిళనాడు కర్ణాటక నుంచి వివిధ కళాకారులు తరలివచ్చి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ జాతరకు హైలెట్గా వారి నృత్యాలు నిలబడ్డాయి తెల్లవారుజామున మహిళలచే దీపారాధన విశేష దర్శనము జరిగాయి. ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గంగ జాతరను గ్రామస్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు జాతరను దృష్టిలో ఉంచుకొని గ్రామంలో ప్రతి వీధిలోను మిరిమిట్లు గొలిపే విద్యుత్ దీపాలంకరణ రంగురంగుల పూలతో దివ్యాంగ సుందరంగా అలంకరించారు. అమ్మవారిని చూసేందుకు ఈ ప్రాంతం నుంచే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చారు గ్రామస్తులు అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

సీఎం ప్రమాణ స్వీకారాన్ని వీక్షించిన అధికారులు

విశాలాంధ్ర– సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళూరుపేట లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు సీఎం చంద్రబాబు నాయుడు, ప్రమాణ స్వీకారాన్ని ప్రత్యక్ష ప్రసారాలు వీక్షణకు ఎల్ఈడి ఏర్పాటు చేశారు. ఈ వీక్షణకు సూళ్లూరుపేట ఆర్డీఓ చంద్రముని, సులురుపేట తాసిల్దార్ గోపాలకృష్ణ, సులూరుపేట మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు చిట్టేటి పెరుమాలు, ఎన్డీఏ కూటమి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని వీక్షించి పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీ అభిమానులు నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవ సమయం నందు బాణాసంచా కాల్చడం ,కేకులు కట్ చేయడం కార్యక్రమాన్ని నిర్వహించారు.

చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారంతో

తలనీలాలు సమర్పించిన నాయకుడు

విశాలాంధ్ర– గుడిపాల: గుడిపాల మండల తెలుగు యువత అధ్యక్షులు ముత్తు శంకర్ చౌదరి ఈరోజు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామికి తలనీలాలు సమర్పించిన మొక్కు తీర్చుకున్నాడు. ఈ సందర్భంగా ముత్తు శంకర్ చౌదరి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా రాక్షస పరిపాలన మనందరం చూసామనీ గతంలో 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రి అయిన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపించిన దౌర్భాగ్యపు ముఖ్యమంత్రిని గద్దె దించి శ్రీరామ చంద్రుడు వంటి నారా చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి అవ్వాలని అంతవరకూ తలనీలాలు తీయని ఆరోజే కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వరసిద్ధి వినాయకునికి మొక్కుకున్నానని నా కోరిక తీర్చినందుకు తిరిగి నేను తలనీలాలు సమర్పించిన తరువాత నారా చంద్రబాబు నాయుడుకి శుభాకాంక్షలు తెలియజేశారు.

చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార వేళ

అంబరాన్నంటిన సంబరాలు

విశాలాంధ్ర–గుర్రంకొండ: టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న వేళ గుర్రంకొండ లో టిడిపి, కార్యకర్తల సంబరాలు అంబరాన్నంటాయి. గుర్రంకొండ మాజీ సర్పంచ్ నౌషాద్ అహ్మద్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక బెంగళూరు బస్టాండ్ లో పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐదేళ్ల అరాచక పాలనకు స్వస్తి చెప్పి ప్రజా పాలనకు నేటి నుంచి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు ఒక విజన్ ఉన్న నాయకుడని ఆంధ్రప్రదేశ్ ను అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ కు మంచి రోజులు వచ్చాయని స్పష్టం చేశారు. సైకో పాలనలో వెనుకబడి పోయిన రాష్ట్రం మళ్లీ అభివృద్ధి పథంలో కొత్త పుంతలు తొక్కుతూ ముందుకు దూసుకెళుతుందన్నారు. అనంతరం మార్కెట్ యార్డ్ దగ్గర స్వర్గీయ అమర్నాథ్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో యహసాన్ మౌలా అవిద్ ఆదినారాయణ , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉదారతను చాటుకున్న యోగ సభ్యులు

విశాలాంధ్ర-కాశినాయన : మండలంలోని ఓబులాపురం సమీపంలో గల సగిలేరు నది ఒడ్డున ఉన్న వివేకానంద సేవాశ్రమాన్ని కొమరోలు యోగ సెంటర్ సభ్యులు బుధవారం సందర్శించి , ఆర్థిక సహాయాన్ని అందించి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా యోగ గురువు ఉపాధ్యాయుడు బి. జయరామయ్య మాట్లాడుతూ మానసిక ఆరోగ్యానికి యోగ ఎలాగనో మానవ జీవితం సార్థకత చేకూరాలంటే సమాజసేవ చేయడం వల్లే సాధ్యమవుతుందన్నారు. అనాథల పట్ల ఆపద్బాంధవుల్లా సేవలందిస్తున్న వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, రామ తులసి లను ఆయన అభినందించారు. సమాజంలో మానవతా విలువలు కొరవడుతున్న నేటి తరుణంలో మంచానికి పరిమితమైన వారికి సైతం అన్నీ తామై అండగా నిలవడం హర్షించదగ్గ విషయమన్నారు. మహోన్నతమైన సేవ చేస్తున్న వివేకానంద సేవాశ్రమానికి ప్రతి ఒక్కరం అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం యోగా సభ్యులందరూ కలిసి 61,700/- రూపాయలను విరాళంగా అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల పదవి విరమణ పొందిన యోగా సభ్యుడు, ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్ల దంపతులను ఆశ్రమం నిర్వాహకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో యం. కళావతి, యం. విజయలక్ష్మి, బి. పుష్పలత పాల్గొన్నారు.

ఆర్టీపీపీలో మాక్ ఫైర్ డ్రిల్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని రాయలసీమ థర్మల్ విద్యుత్‌కేంద్రంలో (ఆర్టీపీపీ) బుధవారం మాక్ ఫైర్ డ్రిల్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ప్రాక్టీస్ కృష్ణమూర్తి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఉద్యోగులు, కార్మికుల భద్రతను నిర్ధారించడం ప్రాథమిక లక్షణమన్నారు. ఫైర్ సేఫ్టీ, ప్రోటోకాల్ తదితర అంశాలపై సుదీర్ఘంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ఇంజనీర్ గౌరీపతి, పరిపాలన ఉన్నతాధికారి సోమశేఖర్ రెడ్డి, సీనియర్ ఎస్ఈ దేవేందర్ నాయక్, మేనేజర్ సిద్దయ్య, ఎస్‌పీఎఫ్, ఫైర్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులు సంబరాలు

విశాలాంధ్ర - సుండుపల్లె : నాలుగోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ర్యాలీగా వచ్చి నాలుగు రోడ్ల బస్టాండు కూడలిలో కేకులు కట్ చేసి బాణసంచాలు పేలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన పోయి రామరాజ్యం వచ్చిందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేకుండా పోయాయని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండలాధ్యక్షులు శివకుమార్ నాయుడు,మండల అధ్యక్షురాలు రాజమ్మ, ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు, మైనార్టీ నాయకులు కరీం భాషా, రామాంజులు, ఆనంద నాయక్ ఎర్రంరెడ్డి, చాన్ భాష,కిరణ్ నాయుడు, శివ, నాగరాజ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి శ్రేణుల సంబరాలు

ఎర్రగుంట్లలో భారీ ర్యాలీ- బాణాసంచా పేలుళ్లు, మిఠాయిలు పంపిణీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : సార్వత్రిక ఎన్నికల విజయంతో ఎన్డీఏ పక్షాన బుధవారం తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో ఎర్రగుంట్లలో కూటమి శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. కడప రోడ్డులోని పార్టీ కార్యాలయం వద్ద నుండి బాణాసంచా పేలుళ్లు, డప్పు వాయిద్యాలతో నాలుగు రోడ్ల కూడలి చేరుకున్నారు. అనంతరం ఇక్కడ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ మిఠాయిలు పంపిణీ చేసి దాదాపు అరగంట పాటు బాణాసంచా కాల్చారు. నాలుగు రోడ్ల కూడలి సర్కిల్‌ను పూలతో అలంకరించి ప్రధానమంత్రి మోదీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలను ఉంచారు. నాలుగు రోడ్లకు నలువైపులు పసుపుమయమైంది. ఎటు చూసినా ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డి తో కూడిన ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. కార్యాలయం వద్ద శ్రేణులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమం ఆద్యంతం శ్రేణుల ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

ప్రమాణ స్వీకారోత్సవ సంబరాలు

విశాలాంధ్ర -రామసముద్రం : ఐదు సంవత్సరాల తర్వాత ఎన్డీఏ కూటమి భారీ మెజారిటీతో అధికారం చేపట్టింది ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బుధ వారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా మండల కేంద్రమైన రామసముద్రంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబ రాలు చేసుకున్నారు స్థానిక చెక్ పోస్ట్ కూడలిలో బాణాసంచా పేల్చారు కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు అలాగే వనగానపల్లి వద్ద మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొండూరు నారాయణరెడ్డి కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి తన అభిమానాన్ని చాటుకు న్నాడు చంబకూరు బస్టాండులో పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి కేక్ కట్ చేశారు కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణంరాజు యాదవ్ బీసీ సెల్ వెంకటరమణ బందిలి శివ డాక్టర్ శివ హరినాథ్ రెడ్డి శ్రీకాంత్ జయ కుమార్ జంగారెడ్డి జనార్ధన్ మురగ సర్పంచ్ ఇంజం వెంకటరమణ టేకుపల్లి రామ్మూర్తి ఇలియాజ్ భాష రంగాని శ్రీరాములు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

పులివెందులలో టిడిపి శ్రేణుల సంబరాలు

విశాలాంధ్ర - పులివెందుల: పులివెందుల పట్టణంలో బుధవారం టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకుని స్థానిక పూలంగళ్ల వద్ద భారీ కేక్ కట్ చేశారు. స్వీట్లు పంచుకున్నారు. పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా రెండుసార్లు, విభజిత ఆంధ్రప్రదేశ్ గా రెండోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. మొత్తం నాలుగు పర్యాయాలు చంద్రబాబు ముఖ్యమంత్రిగా పరిపాలించడం దేశానికే గర్వకారణం అన్నారు. రాష్ట్రంలో చీకటి పాలన ముగిసి సుపరిపాలన రావడం ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారన్నారు. చంద్రబాబు సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ అంచలంచలుగా ఎదిగి భారతదేశానికి ముకుటాయమా నంగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు మద్దూరు వెంకట్రామిరెడ్డి, బీటెక్ రవి సోదరుడు, సిద్ధారెడ్డి, బాబా, అమర్నాథ్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

లింగాలలో: లింగాలలో బుధవారం టిడిపి శ్రేణులు సంబరాలు జరుపు కున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవాన్ని పురస్కరించు కుని ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బస్టాండ్ ప్రాంతంలో టపాసులు పేల్చారు. ఒకరికొకరు స్వీట్లు పంచుకున్నారు. జై చంద్రబాబు జై జై చంద్రబాబు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ కు అన్ని మంచి రోజులు రానున్నాయని ఏ ఒక్కరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని టిడిపి నాయకులు ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు విశ్వనాథరెడ్డి, రామేశ్వర్ రెడ్డి, అంకెవనిపల్లి మహేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు.

ఆహార భవన్ ప్రారంభం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని మురళి థియేటర్ వద్ద ఆహార భవన్ నాగరాజ్ పేట నందు కార్పొరేటర్ తుంగ విజయలక్ష్మి తుంగ రవీంద్రారెడ్డి (ఐస్ క్రీమ్ రవి) లు పూజా కార్యక్రమాలతో బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ మా ఆహార్ భవన్ హెూటల్ నందు ప్యూర్ విజ్ మిల్స్ అండ్ కర్రీస్ తోపాటు ఇడ్లీ, వడ, పూరి, పొంగల్ మొదలగు అన్ని రకముల టిఫిన్ లభించునున్నారు. అలాగే పప్పు, సాంబారు, రసం, వెజ్ పల్వా, లెమన్ రైస్, భోజనము రుచికరమైన వంటకాలతో లభించును అన్నారు. ఆర్డర్లతో కూడిన అవుట్డోర్ క్యాటరింగ్ సౌకర్యం కలదు అన్నారు. కడప నగర ప్రజలు మా ఆహార భవన్ హెూటల్ ను సందర్శించి మమ్మల్ని ఆశీర్వదించి మా వ్యాపార అభివృద్ధికి తోడ్పడుగలరని కోరారు. ఈ కార్యక్రమంలో నగరంలోని ప్రముఖ నాయకులు, నాయకురాలు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, బంధువులు, మిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మండిపల్లికి మంత్రి పదవి రావడంపై హర్షం

విశాలాంధ్ర - రాయచోటి : అన్నమయ్య జిల్లా కేంద్రంలో రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి మంత్రి పదవి రావడం అభినందనీయమని మండిపల్లి కుటుంబ అభిమాని బెల్లం సంజీవరెడ్డి తెలిపారు. బుధవారం సుండుపల్లి మండల కేంద్రంలో కేక్ కట్ చేసి బాణ సంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అన్నమయ్య జిల్లా అని రంగాలలో మండిపల్లి సారధ్యంలో అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి ఎన్నికల్లో కుటుంబ సమేతంగా ప్రచారంలో పాల్గొని రాయచోటి కోటపై టిడిపి జెండా ఎగరవేసిన వ్యక్తి కష్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రహించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జయరాంరెడ్డి నాగిరెడ్డి శీనురెడ్డి మండిపల్లి, చెన్న కృష్ణ, మురళి, అభిమానులు అనుచరులు తదితరులు పాల్గొన్నారు.